# రైలు ప్రమాదంలో ప్రవాసాంధ్రుడు మృతి

న్యూయార్క్: ఉన్నత విద్యను అభ్యసించేందుకు అమెరికా వెళ్లి ప్రమాద బారిన పడి మృత్యువాత చెందిన వార్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి మల్లాది రాజీవ్ రెడ్డి గత సోమవారం (మార్చి 23న) రైలు ప్రమాద దుర్ఘటనలో మృతి చెందాడు. స్టూడెంట్ వీసాపై 2006లో అమెరికాకు వచ్చిన రాజీవ్ రెడ్డి న్యూయార్క్‌లోని సన్నిసైడ్ ప్రాంతంలో నివాసముంటున్నారు.

ఎన్‌వైఐటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్ డిగ్రీని 2008 జూలైలో సంపాదించిన రాజీవ్ ఉద్యోగప్రయత్నాలు సాగిస్తున్నారు. హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆయన బిటెక్ డిగ్రీని సాధించారు.

ఈ క్రమంలో రాజీవ్ సోమవారం మృతి చెందడంతో వృద్ధులైన ఆయన తాతయ్య, నానమ్మలకు తీరని విషాదాన్ని మిగిల్చిందని తానా కార్యదర్శి తోటకూర ప్రసాద్ అన్నారు. ఆయన అంత్యక్రియలను తానా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీవ్ కోయర్‌లోని సెయింట్ జాన్స్ మెడికల్ సెంటరుకు చేర్చారు.



తప్ప తాగి ప్రమాదానికి కారణమైన పోలీసు అధికారిణి ఈమే

మిల్లర్ అతిగా మద్యం తాగి దురుసుగా డ్రైవింగు చేసి ప్రమాదానికి పాల్పడినట్లు సెయింట్‌లూయిస్‌కు చెందిన స్థానిక వార్తా ఛానెల్ 'కేఎస్‌డీటీ' తెలిపింది. ప్రమాదం ఉదంతంపై ఆ ఛానెల్ ప్రత్యేక కథనాన్ని కూడా ప్రసారం చేసింది. నితీష్ స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన నెమ్మదిగా కోలుకుంటున్నారని తెలిసింది. సెయింట్ లూయిస్ తెలుగు సంఘానికి చెందిన డాక్టర్ బండి ప్రసాద్, వీరమాచనేని త్రిజాకరరావు, పాతూరి సురేన్, అట్లూరి సుధీర్ తదితరుల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది. బర్క్‌హార్డ్ అనే పోలీస్ అధికారిణిని ఈ సంఘటనపై విచారణకు నియమించింది. వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయం, షికాగోలో ఉన్న భారత కాన్సులేట్ కార్యాలయం అధికారులు సెయింట్ లూయిస్ అధికారులతో చర్చలు ప్రారంభించారు.




ప్రమాదానికి కారణమైన పోలీసు అధికారిణి వాహనం

## తానా సహకారం

ఆపదలో ఉన్న ప్రవాసాంధ్రులను ఆదుకునేందుకు ఏర్పాటైన 'తానా అత్యవసర సహాయక బృందం' రంగంలోకి దిగింది. షికాగో, సెయింట్ లూయిస్‌లో ఉన్న వాలంటీర్లు ప్రమాద స్థలానికి చేరుకుని సాయమందించారు. పోస్టుమార్టం అనంతరం శవాలను మన రాష్ట్రానికి తరలించేందుకు దాదాపు రూ.20 నుంచి రూ.30 లక్షలు వ్యయం కానున్నందున ప్రవాసాంధ్రుల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. బాధిత కుటుంబాలకు న్యాయపరంగా సహాయం అందించేందుకు కృషిచేస్తున్నట్లు తానా ప్రతినిధి నన్నపనేని మోహన్ అమెరికా నుంచి ఫోన్‌లో 'న్యూస్‌టుడే'కు స్పష్టం చేశారు. మృతదేహాలను భారత్‌కు తీసుకురావడానికిఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్రంలో పర్యటిస్తున్న తానా గౌరవ అధ్యక్షుడు కోమటి జయరాం, ఉపాధ్యక్షుడు వేమన సతీష్, మాజీ అధ్యక్షుడు నాదెళ్ల గంగాధర్ చెప్పారు. గురువారం నాటికి మృతదేహాలు రాష్ట్రానికి రావచ్చునని తెలిపారు.